అభివృద్ధిని చూసి ఓటేయండి

- సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలకు కొత్తరూపు
- కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం
- కాంగ్రెస్, బీజేపీ హామీలు నమ్మొద్దు

జలాల్‌పూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

బొమ్మలరామారం, నవంబర్ 19 : ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తూముకుంట, రంగాపురం, కొత్తరంగాపురం, పెద్ద పర్వతాపురం, సోలీపేట, జలాల్‌పూర్, రాంలింగంపల్లి, నాగినేనిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రామాలు, గిరిజన తండాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ చెబుతున్న హామీలు నమ్మొద్దని, తెలంగాణ ప్రగతిని వేగవంతం చేయడానికి బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలానికి గోదావరి జలాలు తేవడంతో వ్యవసాయం, భూగర్భ జలవనరులు అభివృద్ధి చెందాయని, సమాజంలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు. అర్హులైన దళితులకు దళిత బంధు ద్వారా లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యను శాశ్వతంగా తొలగించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, సుధగాని హరిశంకరగౌడ్, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రెడ్డిబోయిన లక్ష్మీనర్సింహ, పూడూరి నవీన్ గౌడ్, సంగిశెట్టి వెంకటేశ్, భట్కీర్ బీరప్ప, నాయకులు కుషంగల సత్యనారాయణ, గూదె బాలనర్సింహ, గుర్రాల లక్ష్మారెడ్డి, గొడుగు చంద్రమౌళి, జూపల్లి భరత్, రాంరెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బీఆర్ఎస్‌లో చేరికలు

ఆలేరు రూరల్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీల యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మంతపురిలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి 50మంది యువకులు భిక్షమయ్యగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు మద్దతుగా వేలాది మంది పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కందుల శంకర్, చెక్కిల్ల రవిగౌడ్, సర్పంచ్ పారుపల్లి లావణ్య, గ్రామశాఖ అధ్యక్షుడు దంతూరి పరశురాములుగౌడ్, నాయకులు చెక్క సూర్యం, దంతూరి వెంకటేశం, భిక్షపతి పాల్గొన్నారు.

కొలనుపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

బీఆర్ఎస్ మద్దతుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ బైక్ ర్యాలీ

ఆలేరు రూరల్, నవంబర్ 19 : ఆలేరు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకటేశ్, సభ్యులు చిలుకమారి గణేశ్, గ్యాదపాక మల్లేశ్, రాములు, ప్రభాకర్, పరశురాములు, కృష్ణ, ఉప్పలయ్య, విజయ్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : కొల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె అంజలి

ఆలేరు రూరల్ : టంగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ అనూరాధాఅనిల్

డి.రేపాక వాసికి డాక్టరేట్

అడ్డగూడూరు, నవంబర్ 19 : మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన సూరారం సురేశ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. వర్సిటీ డీన్ రాజేశ్‌కుమార్ పర్యవేక్షణలో ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగం నుంచి ఆయన డాక్టరేట్ అందుకున్నాడు.

సురేశ్‌కుమార్

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఆలేరు ఎమ్మెల్యేగా సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం గ్రామగ్రామాన బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సంక్షేమ పథకాలు, నూతన మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

రాజాపేట : దూదివెంకటాపురంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ గోపాల్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) : కూరెల్లలో ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ ఉప్పలయ్య

ఆత్మకూరు(ఎం) : కామునిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి : వీరారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు

మోటకొండూర్ : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య, నాయకులు

ఆత్మకూరు(ఎం) : కొరటికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	మార్కాపురం : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపునూరి : 9182777638